# రైతులు విధిగా దుమ్ములో పొటాషియం ఎరువులు వాడాలి.

**-మండల వ్యవసాయ శాఖ అధికారిణి జోకా అమృత.**



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, మే 27:** రైతులు విధిగా దుమ్ములో పొటాషియం ఎరువులు వాడాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి జోకా అమృత తెలిపారు.మండల కేంద్రమైన ప్రతిపాడు రైతు సేవా కేంద్రంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జోకా అమృత మాట్లాడుతూ రైతులు తప్పకుండా దుమ్ములో పొటాషియం ఎరువులు వాడాలని,పొటాషియం ఎరువులు వాడడం వల్ల మొక్కలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.వాటితో పాటు దుమ్ములో సూపర్ ఎరువులు కూడా వాడాలన్నారు.ప్రతి మూడు పంటలకు ఒకసారి జింక్ 20 కేజీలు ఎకరానికి చొప్పున వేయాలని రైతులకు తెలియజేశారు.ప్రతి రైతు తప్పనిసరిగా పంటల భీమా కట్టుకోవాలని సూచించారు.దీనివల్ల ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయినప్పుడు పంటల బీమా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిపాడు రైతు సేవా కేంద్రంలో 20 టన్నుల యూరియాను ముందస్తుగానే పెట్టడం జరిగిందన్నారు.పి.ఎం.డి. ఎస్. కిట్స్ రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# డిజిటల్ మహానాడుతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం

### తెలుగువారి పండుగగా మహానాడు వేడుకలు

### ఈవీ వాహనంపై మహానాడుకు వచ్చిన ఎమ్మెల్యే

### ఎన్టీఆర్ ఆశయ సాధనకై టీడీపీ శ్రేణుల ప్రతిజ్ఞ

**ఆత్రేయపురం పెన్ పవర్ మే 27:**తెలుగుదేశం పార్టీ 44వ మహానాడును కొత్తపేట నియోజకవర్గంలో డిజిటల్ విధానంలో ఘనంగా నిర్వహించారు. రావులపాలెం మండలంలోని దేవరపల్లి, రావులపాలెం, గోపాలపురం గ్రామాలతో పాటు ఆత్రేయపురం మండలంలోని ఆత్రేయపురం క్లస్టర్--1, ర్యాలి క్లస్టర్--2 ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మధుర్ పాల్గొన్నారు.
ఇంధన పొదుపు, సాంకేతిక వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈసారి మహానాడును డిజిటల్ రూపంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే ఈవీ వాహనంపై హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం



పలికారు.
అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, మహానాడు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో పార్టీ గీతాన్ని ఆలపించారు. టీడీపీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు



విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రసంగాలను కార్యకర్తలతో కలిసి వీక్షించారు. రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డబుల్



ఇంజిన్ సర్కార్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు.
మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తల సమిష్టి కృషి అవసరమని ఎమ్మెల్యే

## ట్రాన్స్ఫార్మర్ లోపాన్ని వెంటనే సరిచేసిన విద్యుత్ సిబ్బంది

**కొత్తపేట, పెన్ పవర్, మే 27:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం వెధరేశ్వరం గ్రామంలోని బొక్కవారిపాలెంలో బుధవారం ట్రాన్స్ఫార్మర్ లోపం కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి లైన్మెన్ వి. రవిని సంఘటన స్థలానికి పంపించారు.ఆయన హుటాహుటిన ట్రాన్స్ఫార్మర్ డబ్బాను మరమ్మతు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో కుడిపూడి నాగరాజు, గుత్తుల గణేష్ తమ సేవలను అందించారు. అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో త్వరితగతిన విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



## ప్రత్తిపాడులో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారి.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, మే 27**:మండల కేంద్రమైన ప్రత్తిపాడు మండల ప్రజా పరిషత్ సమావేశపు హాలులో మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్యేక అధికారి,బి.సి.కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎ శ్రీనివాసరావు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఎంపీడీఓ, ఎం.వి.ఆర్ కుమార్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ప్రధాన పనితీరు సూచికలు, ప్రజల్లో సానుకూల దృక్పథం, పి4, పి జి ఆర్ ఎస్ వంటి అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులతోపాటు డిప్యూటీ ఎంపీడీఓలు, కాశీవిశ్వనాథం, ఉషారాణి,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం



**కిర్లంపూడి/ ప్రతిపాడు పెన్ పవర్ మే 27:**మండల కేంద్రమైన ప్రతిపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ అభివృద్ధి అధికారులకు ఎంపీడీఓ,ఎం.వి.ఆర్.కుమార్ బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలలో ఇంటి పన్ను వసూళ్లు,స్వర్ణ గ్రామం, సర్వీస్ రిక్వెస్టు, సర్వీస్ ఛార్జీలు మొదలగు వాటిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ అధికారులను ఎంపీడీఓ కుమార్ బాబు ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకి క్యూ ఆర్ కోడ్ డివైస్లను ఎంపీడీవో ఎం వి ఆర్ కుమార్ బాబు చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలోని గ్రామపంచాయతీ అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా మహానాడు వేడుకలు

**కాట్రేనికోన పెన్ పవర్ మే 27:**ముమ్మిడివరం నియోజకవర్గంపరిధిలో క్లస్టర్ 4 చెయ్యేరు, కందికుప్ప గ్రామాల్లోమహానాడు వేడుకలు బుధవారంఘనంగా నిర్వహించారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వర్చువల్ విధానంలో ఈ వేడుకలు జరిగాయి. మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమాలకుపెద్ద ఎత్తున హాజరయ్యారు. పేదవాడు రాజకీయంలోకి ప్రవేశించడానికి అవకాశం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని రాష్ట్ర మత్స్యశాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరావు అన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా టిడిపి నిలుస్తుందనిమండల టిడిపి అధ్యక్షుడు చెల్లి సురేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోవాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఆకాశంశ్రీనివాస్, త్స వట పల్లి శ్రీనివాస్, విత్తనాల బుజ్జి, గంగు మళ్ల భద్రరావు, గోకర కొండ సత్యనారాయణ మూర్తి, వనచర్ల నాగేశ్వరరావు, కాంద్రేకుల సత్య ప్రసాద్,మండల తెలుగు యువత అధ్యక్షుడు వంగదుర్గ బాబు, బండారు ఏసు,నల్లా రామకృష్ణ, మట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# భూసార పరీక్షలతో నేల ఆరోగ్యం బాగుండాలి

**శంఖవరం పెన్ పవర్ మే 27:-** భూసార పరీక్షల ద్వారా పంటకు సమతుల్యంగా పోషకాలు అందించి భూసారాన్ని కాపాడుకుంటూ సుస్థిరమైన దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ అధికారి పి గాంధీ రైతులకు సూచించారు.సాగుకు సమాయత్తం కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం లో కొంతంగి, నెల్లిపూడి గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎల్నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం ఉండే అవకాశం ఉన్నశీదున వరిలో స్వల్పకాలిక రకాలు, ఆరుతడి పంటలు,చిరుధాన్యాలు సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పంట వ్యర్థాలను తగులబెట్టరాదని, పి ఎం డి ఎస్ విత్తనాలతో భూసారం పెంచుకోవాలని తెలిపారు . పంట భీమా పథకం, కౌలు పత్రాలు, ఉద్యాన పంటల సాగులో రాయితీలు,పంట నమోదు, యాప్ ద్వారా ఎరువుల పంపిణీ గూర్చి రైతులకు వివరించారు.అనంతరం రైతులతో మట్టి నమూనాలను సేకరించడం జరిగింది. వ్యవసాయ ,ఉద్యాన సహాయకులు మణికంఠ, రాజు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సత్తిబాబు, జోగిరాజు, రైతులు పాల్గొన్నారు



